# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక



## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు

-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.



సంచిక : 250 | సంపుటి : 2 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | శుక్రవారం | అక్టోబర్ | 18-10 -2024 | వెల : .రూ. 5.00





## హర్యానా ముఖ్యమంత్రిగా సైనీ ప్రమాణస్వీకారం

- అట్టహాసంగా నాయబ్ సింగ్ సైనీ ప్రమాణం
- హాజరైన ప్రధాని మోడీ, అమిత్ షా, చంద్రబాబు

అక్టోబర్ 17, (నీలగిరిఎక్స్‌ప్రెస్)చండీగఢ్,

హరియాణా ముఖ్యమంత్రిగా నాయబ్ సింగ్ సైనీ గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. 90 అసెంబ్లీ స్థానాలకుగానూ 48 చోట్ల బీజేపీ గెలుపొందింది. గవర్నర్ బండారు దత్తాత్రేయ.. నాయబ్ సింగ్‌తో

-మిగతా 2 లో

# బీఆర్ఎస్ తెలంగాణ అస్తిత్వ పార్టీ




- తెలంగాణ కోసం కొట్లాడేది కేవలం మన పార్టీయే
- ఇది కేటీఆర్, కేసీఆర్‌దో కాదు...తెలంగాణ ప్రజలది
- కాంగ్రెస్ పాలనలో దోపిడీ పెరిగింది
- బీజపీ మత రాజకీయాలు చేస్తోంది
- బీఆర్ఎస్వి సమావేశంలో కేటీఆర్ విమర్శలు

అక్టోబర్ 17, (నీలగిరిఎక్స్‌ప్రెస్) హైదరాబాద్,

రేవంత్ రెడ్డి ఉడుత ఊపులకు భయపడే ప్రసక్తే లేదు.. ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించడం బంద్ అయితే.. సమాజం తరపున కొట్లాడడం బంద్ అయితే.. పేద ప్రజల తరపున మాట్లాడడం బంద్ అయితే తెలంగాణ మూగబోతది అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఎందుకంటే బీజేపోడు మాట్లాడడు. తెలంగాణన నాశనం చేసిన బీజేపోడు మెసలడు. బడే భాయ్ చోటే భాయ్ ఒక్కటే. పైననేమో జూమ్లా పీఎం..

-మిగతా 2 లో



## పకడ్బందీగా గ్రూప్-1 పరీక్షలు

### అధికారులను ఆదేశించిన సీఎస్ శాంతి కుమారి

హైదరాబాద్,

ఈ నెల 21వ తేదీ నుంచి 27వ తేదీ వరకు జరిగే గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలను ఏవిధమైన పొరపాట్లు లేకుండా అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. గ్రూప్-1 మెయిన్స్ పరీక్షల నిర్వహణపై జిల్లా కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లు, సంబంధిత ఉన్నతాధికారులతో సీఎస్

-మిగతా 2 లో



## సుప్రీం తదుపరి చీఫ్ జస్టిస్‌గా సంజీవ్ ఖన్నా

- కేంద్రానికి సిఫార్సు చేసిన సిజెఐ డివై చంద్రచూడ్
- 51వ భారత్ చీఫ్ జస్టిస్ గా నియమితులయ్యే ఛాన్స్
- కేంద్ర ప్రభుత్వం పరిశీలన తర్వాత బాధ్యతలు

న్యూఢిల్లీ,

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ పదవీకాలం నవంబర్ 10తో ముగియనుంది. దాంతో తన

-మిగతా 2 లో



## జీవో నెంబర్ 29ని రద్దు చేయాలి

- మళ్లీ ప్రిలిమ్స్ నుంచి పరీక్షల పక్రియ
- పాత జీవో ప్రకారమే ఎగ్జామ్ జరపాలని అభ్యర్ధన
- పీసీసీ చీఫ్, కేటీఆర్‌లతో విడివిడిగా అభ్యర్థుల భేటీ

అక్టోబర్ 17, (నీలగిరిఎక్స్‌ప్రెస్) హైదరాబాద్,

తెలంగాణలో గ్రూప్ - 1 మెయిన్స్ పరీక్షల వివాదం ముదురుతోంది. మెయిన్స్ వాయిదా వేయాలంటూ అభ్యర్థుల ఆందోళనతో నగరంలో వాతావరణం హీటెక్కింది. అటు, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల కీలక నేతలతో అభ్యర్థులతో భేటీ కావడంతో ఏం జరుగుతుందోననే ఉత్కంఠ నెలకొంది. గ్రూప-1 అభ్యర్థులు అటు కాంగ్రెస్, ఇటు బిఆర్ఎస్ నేతలను కలవడం చర్చనీయాంశంగా మారింది. గాంధీ భవన్ లో గ్రూప్-1 అభ్యర్థులతో పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ భేటీ అయ్యారు. గ్రూప్స్ 1 అభ్యర్థుల డిమాండ్లను తెలుసుకున్నారు. జీవో 29 రద్దు చేసి పరీక్షలు నిర్వహించాలని అభ్యర్థులు

-మిగతా2 లో



### మూసీ సుందరీకరణ కాదు..

# మూసీ నది పునరుజ్జీవం

- మూసీ మురికి నుంచి పేదలను కాపాడుతాం
- మూడు నెలలు కేటీఆర్, హరీష్, ఈటెల అక్కడ ఉంటారా
- వారికి సకల సౌకర్యాలు కలిగంచి ఉంచుతాం
- పేదలను తరిమి కొట్టేంత దుర్మార్గం చేయలేదు
- మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్ బాధితులను హింసించింది మరిచారా
- మీడియా సమావేశంలో వివరణ ఇచ్చిన సీఎం రేవంత్

హైదరాబాద్,

తాము చేపడుతున్నది మూసీ సుందరీకరణ కాదు.. మూసీ నది పునరుజ్జీవనమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. దీనిని వక్రీకరించి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న పార్టీలపై

-మిగతా 2 లో

## మద్యం ధరలపై కన్నేసిన సర్కార్

### ధరలు పెంచే యోచనలో ప్రభుత్వం



హైదరాబాద్,

తెలంగాణలో మద్యం ద్వారా ప్రభుత్వానికి భారీగా ఆదాయం వస్తోంది. ఈ ఏడాది కూడా మద్యం ద్వారా భారీగా ఆదాయం ఆర్జించాలని తెలంగాణ సర్కార్ భావిస్తోంది. అందులో భాగంగానే మద్యం ధరల పెంపునకు సిద్ధమైనట్లు సమాచారం. మద్యంతో ఎంజాయ్

-మిగతా 2 లో

## చీరలు లేకుండానే ముగిసిన బతుకమ్మ



- బతుకమ్మ చీరలపై పొంతనలేని మాటలు
- సీతక్క మాటలు అర్థం లేనివంటూ హరీష్ విమర్శలు

అక్టోబర్ 17, (నీలగిరిఎక్స్‌ప్రెస్)హైదరాబాద్,

తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత ప్రతి బతుకమ్మ పండుగకు రాష్ట్రంలోని ఆడబిడ్డలందరికీ నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ చీరలను పంపిణీ చేసిన సంగతి తెలిసిందే. ఆ బతుకమ్మ చీరలతో ఆడబిడ్డలు సద్దుల బతుకమ్మ వేడుకల్లో పాల్గొనేవారు. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక బతుకమ్మ చీరలు మాయమయ్యాయి. బతుకమ్మ చీరలపై ప్రజలు ప్రశ్నిస్తే.. మంత్రులు పొంతన లేని సమాధానాలు చెబుతున్నారు. కేసీఆర్ ఏటా ఇచ్చే బతుకమ్మ చీరలను కాంగ్రెస్ ప్రభుత్వం ఈసారి ఎందుకు బంద్ చేసిందన్న దానికి సమాధానం చెప్పకుండా మంత్రి సీతక్క పొంతన లేని వ్యాఖ్యలు చేయడం

-మిగతా 2 లో

# సుప్రీం తదుపరి చీఫ్ జస్టిస్‌గా సంజీవ్ ఖన్నా

(మొదటి తరువాయి)

తరువాత సీజేఐగా జస్టిస్ సంజీవ్ ఖన్నా పేరును ఆయన కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదించారు. సుప్రీంకోర్టులో చంద్రచూడ్ తర్వాత సీనియర్ జడ్జిగా ఖన్నా ఉన్నారు. జస్టిస్ చంద్రచూడ్ సిఫార్సులను కేంద్రం ఆమోదిస్తే 51వ భారత ప్రధాన న్యాయమూర్తిగా సంజీవ్ ఖన్నా నియమితులు కానున్నారు. నియమితులైతే 2025 మే 13 వరకు జస్టిస్ సంజీవ్ ఖన్నా పదవిలో ఉంటారు. 2019లో ఢిల్లీ హైకోర్టు నుంచి సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా ఖన్నా పదోన్నతి పొందారు. నిబంధనల ప్రకారం జస్టిస్ డీవై చంద్రచూడ్ ప్రతిపాదనను కేంద్ర న్యాయశాఖ పరిశీలించి ప్రధానమంత్రికి పంపిస్తుంది. ప్రధాని మోదీ ఆమోదం తరువాత రాష్ట్రపతి వద్దకు వెళుతుంది. రాష్ట్రపతి ఆమోదముద్రతో తదుపరి ప్రధాన న్యాయమూర్తి ఎంపిక ఖరారవుతుంది. 2022 నవంబర్ 9వ తేదీన ఛీఫ్ జస్టిస్‌గా ప్రమాణ స్వీకారం చేసిన జస్టిస్ డీవై చంద్రచూడ్ ఎక్కువకాలం ఈ పదవిలో ఉన్నారు. సంప్రదాయం ప్రకారం సీజేఐ తన తర్వాత ఆ పదవిని చేపట్టేందుకు అత్యంత సీనియర్ న్యాయమూర్తి పేరును సిఫార్సు చేస్తారు. ఆ లెక్కన జస్టిస్ డివై చంద్రచూడ్ తర్వాత జస్టిస్ ఖన్నా అత్యంత సీనియర్‌గా ఉన్నారు. జస్టిస్ సంజీవ్ ఖన్నా బార్ కౌన్సిల్ ఆఫ్ ఢిల్లీలో న్యాయవాదిగా 1983లో పేరు నమోదు చేసుకున్నారు. తీస్ హజారీ కోర్టులో ప్రాక్టీసు ప్రారంభించారు. ఆ తరువాత ఢిల్లీ హైకోర్టులో న్యాయవాదిగా కొనసాగారు. 2004లో ఇన్‌కంటాక్స్ శాఖకు సీనియర్ స్టాండింగ్ కౌన్సిల్‌గా సేవలందించారు. ఢిల్లీ హైకోర్టులో ఎమికస్ క్యూరీగా, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా సేవలు అందించారు. ఆ తరువాత 2005లో ఢిల్లీ హైకోర్టు అడిషనల్ జడ్జిగా, 2006లో శాశ్వత న్యాయమూర్తిగా నియామితులయ్యారు. జస్టిస్ సంజీవ్ ఖన్నా ఢిల్లీ జ్యుడీషియల్ అకాడమీ ఛైర్మన్‌గా, ఢిల్లీ ఇంటర్నేషనల్ ఆర్బిట్రేషన్ సెంటర్ ఇన్‌ఛార్జిగా కొనసాగారు. 2019 జనవరి 18న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. ఏ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా సేవలు అందించకుండానే సుప్రీంకోర్టు న్యాయమూర్తి అయ్యారు. ఎలక్టోరల్ బాండ్స్, ఆర్టికల్ 370 తొలగింపు, సెంట్రల్ విస్టా ప్రాజెక్ట్ సంబంధిత కేసుల్లో జస్టిస్ సంజీవ్ ఖన్నా పాత్ర కీలకమైంది. కాగా నవంబరు 11న ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ పదవీ విరమణ చేయనున్నారు. ఆ మరుసటిరోజు అంటే నవంబరు 12న జస్టిస్ ఖన్నా సీజేఐగా బాధ్యతలు చేపట్టే అవకాశం ఉంది. ఆరు నెలల పాటు ఆయన ఈ పదవిలో కొనసాగనున్నారు. వచ్చే ఏడాది మే 13న ఆయన పదవీ విరమణ చేస్తారు. జస్టిస్ చంద్రచూడ్ 2022 నవంబరు 9 న జస్టిస్ యూయూ లలిత్ స్థానంలో ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టారు. ఇటీవల కాలంలో రెండేళ్ల పాటు సీజేగా ఉన్నది చంద్రచూడ్ మాత్రమే. అంతేకాదు, జస్టిస్ చంద్రచూడ్ తండ్రి జస్టిస్ విశ్వనాథ్ చంద్రచూడ్ సుప్రీంకోర్టు 16 ప్రధాన న్యాయమూర్తిగా పనిచేశారు. అత్యధికాలం సీజేఐగా పనిచేసింది కూడా ఆయనే. ఏకంగా 7 సంవత్సరాల 139 రోజుల పాటు పదవీలో కొనసాగారు.

# మూసీ సుందరీకరణ కాదు..

## మూసీ నది పునరుజ్జీవం

(మొదటి తరువాయి)

ఆయన ఆగ్రమం వ్యక్తం చేశారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మూసీనది అభివృద్ధి ప్రాజెక్టు వివరాలు వెల్లడించారు. 'మూసీ దుర్గంధంలో మగ్గిపోతున్న వారికి మెరుగైన జీవితం ఇవ్వాలని ఈ ప్రాజెక్టు తలపెట్టామని అన్నారు. నగరం మధ్య గుండా నది వెళ్తున్న రాజధాని మరొకటి ఈ దేశంలో లేదు. దాదాపు 300 కి .మీా ప్రవహించే మూసీకి ఎంతో చరిత్ర, విశిష్టత ఉంది. మేం చేపడుతున్నది మూసీ సుందరీకరణ కాదు.. మూసీ నది పునరుజ్జీవం. కొందరు మెదడులో మూసీలో ఉన్న మురికికంటే ఎక్కువ విషం నింపుకొన్నారు. మెదడులో విషం నింపుకొని మూసీ ప్రాజెక్టుపై దుష్ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మూసీ పరివాహక ప్రజలకు మంచి జీవితం ఇవ్వాలనేది ఈ ప్రభుత్వ ఆలోచన. మల్లన్న సాగర్, వేమలఘాట్‌లో ఏం జరిగిందో గుర్తు తెచ్చుకోవాలి. రాత్రికి రాత్రే పోలీసులతో కొట్టించి, గుర్రాలతో తొక్కించి మేం ఖాళీ చేయించటం లేదు. రంగనాయక్‌సాగర్, కొండపోచమ్మ.. ఇలా ఎక్కడికైనా నేను వస్తా. నేడు మూసీ నది కాలుష్యానికి ప్రతీకగా మారింది. 1600కు పైగా నివాసాలు పూర్తిగా మూసీ నది గర్భంలో ఉన్నాయి. మల్లన్నసాగర్‌లో మునిగిపోయిన 14 గ్రామాల్లో ఎలా వ్యవహరించారో తెలుసా? మేం ఉన్నపళంగా, నిర్దయగా ఎవరినీ ఖాళీ చేయించలేదు. నిర్వాసితులకు రెండుపడక గదుల ఇళ్లు కేటాయించి, రూ.25వేలు ఇచ్చాం. చెరువుల్లో అక్రమంగా నిర్మించుకున్న భవనాలనే హైడ్రా కూల్చింది. మూసీ పరివాహకంలో ఎవరి ఇళ్లను హైడ్రా కూల్చలేదు. చినుకు పడితే చాలు హైదరాబాద్‌లో గంటల కొద్దీ ట్రాఫిక్ జామ్ అవుతోంది. రోడ్లపై పడిన వర్షపు నీరు చెరువుల్లోకి, నదుల్లోకి చేరాలా.. అలాగే రోడ్లపై ఉండాలా?' అని సీఎం ప్రశ్నించారు. అసలు ప్రాజెక్టుకు ఎందుకు చేపట్టారో వివరించారు. ఇదే సమయంలో బీఆర్ఎస్ నేతలపై తనదైన శైలిలో విరుచుకుపడ్డారు. మూసీ సుందరీకరణ అంశంపై వివాదం మరింత చెలరేగుతుండటంతో సీఎం రేవంత్ రెడ్డి గురువారం మీడియా ముందుకు వచ్చారు. మూసీ వివాదంపై స్పష్టత ఇచ్చారు. తెలంగాణ భవిష్యత్‌ను నిర్దేశిరచే ప్రాజెక్టును ప్రభుత్వం చేపట్టిందన్నారు. 33 బృందాలు మూసీ పరివాహకంపై అధ్యయనం చేశాయని సీఎం తెలిపారు. మూసీ పరివాహకంలో నివసిస్తున్న వారు దుర్భర పరిస్థితుల్లో ఉన్నారని.. అలాంటి వారికి మెరుగైన జీవితం అందించాలని భావిస్తున్నామన్నారు. విద్యావంతుల నుంచి నిరక్ష్యరాస్యుల వరకు అందరికీ హైదరాబాద్ ఉపాధి కల్పించాలన్నారు. గత ప్రధానులు పంచవర్ష ప్రణాళికలతో దేశాన్ని అభివృద్ధి చేశారని.. గత ప్రధానులు సంస్కరణలు తెచ్చిన ప్రతిసారీ కొన్ని వర్గాల నుంచి వ్యతిరేకత వచ్చిందని సీఎం గుర్తు చేశారు. 10 నెలలుగా అధికారులు నిద్రాహారాలు మాని మూసీపై పనిచేస్తున్నారని సీఎం తెలిపారు. మూసీ నదిలో పేదలు ఎదుర్కొంటున్న కష్టాలను అధికారులు గుర్తించారన్నారు. విప్లవాత్మక నిర్ణయాలను వ్యతిరేకించే వాళ్లు ఎప్పుడూ ఉంటారని అన్నారు. విషవలయంలో పేదలు ఉండాలనేది కొందరి ఆలోచన అంటూ విపక్షాలపై పరోక్షంగా సీఎం రేవంత్ విమర్శలు గుప్పించారు. భూగరిష్ట పరిమితి చట్టాన్ని వ్యతిరేకించిన వర్గం కూడా దేశంలో ఉండేదన్నారు. పేదలు ఎప్పుడూ పేదలుగానే ఉండాలని దొరలు, భూస్వాములు భావిస్తారన్నారు. కొందరు ప్రజా ప్రతినిధులు, అధికారులు రాష్టాన్ని దోచుకున్నారని సీఎం ఆరోపించారు. తాము చేపడుతున్నది మూసీ సుందరీకరణ కాదని.. మూసీ నది పునరుజ్జీవన కార్యక్రమం అని చెప్పారు. కొందరి మెదడులో మూసీలో ఉన్న మురికి కంటే.. ఎక్కువ విషం నింపుకున్నారంటూ విపక్ష నేతలపై ఘాటైన వ్యాఖ్యలు చేశారు. విషపూరిత ఆలోచనలతోనే మూసీ ప్రాజెక్ట్‌పై దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. మూసీ పరివాహక ప్రజలకు మంచి జీవితం ఇవ్వాలనేది ప్రభుత్వ ఆలోచనగా సీఎం పేర్కొన్నారు. 'మూసీ సుందరీకరణ కోసం ప్రణాళికలు రూపొందించామని కేటీఆర్ అనలేదా? అడ్డుకుంటున్న నేతలు 3 నెలలు మూసీ ఒడ్డున జీవించాలి. కేటీఆర్, హరీశ్‌రావు, ఈటల 3 నెలలు మూసీ ఒడ్డున ఉండాలి. వాళ్లు 3 నెలలు అక్కడ ఉంటామంటే కావాల్సిన వసతులు కూడా కల్పిస్తాం. ఆ ముగ్గురూ మూడు నెలలు అక్కడ ఉంటే.. ఈ ప్రాజెక్టును ఆ పేస్తాం. మూసీ పరివాహకంలోనే ఉండి ప్రజల కోసం పోరాడాలి, వారి జీవితం బాగుందని నిరూపించాలి. మూసీ ప్రజల కోసం ఏం చేద్దామో అసెంబ్లీకి వచ్చి సలహాలు ఇవ్వాలి. మూసీ పునరుజ్జీవం కోసం మీ వద్ద ఉన్న ప్రణాళిక చెప్పండి. ప్రతిపక్ష నేతగా కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి సూచనలు, సలహాలు ఇవ్వాలి. విపక్ష నేతల సందేహాలు ఏమిటో చెప్పాలి' అని సీఎం ప్రశ్నించారు. మీడియా సమావేశంలో సిఎస్ శాంతికుమారి తదితరులు పాల్గొన్నారు.

# జీవో నెంబర్ 29ని రద్దు చేయాలి

(మొదటి తరువాయి)

కోరారు. పాత జీవో 55 ప్రకారం పరీక్షల నిర్వహణ జరగాలన్నారు. పాత నోటిఫికేషన్ లో ఇచ్చిన 503 పోస్టులలో కొత్త అభ్యర్థులకు అవకాశం ఇవ్వవద్దన్నారు. పెంచిన 60 పోస్ట్ ల్లో మాత్రమే కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారికి అవకాశం ఇవ్వాలని తెలిపారు. ప్రభుత్వం కొత్తగా 503 పోస్ట్ ల్లో60 పోస్టులు పెంచి నోటిఫికేషన్ ఇచ్చింది). జీవో 29 , రిజర్వేషన్ల అంశాల్లో కోర్టు కేసులు పెండింగ్ లో ఉన్నాయని, వాటిని పరిష్కరించి పరీక్షలు పెట్టాలనిమహేష్ ను కోరారు. పాత నోటిఫికేషన్ ప్రకారమే రిజర్వేషన్లు, ఓపెన్ క్యాటగిరి ప్రకారం పరీక్షలు ఉండాలని అన్నారు. గ్రూప్స్ 1 అభ్యర్థుల అభ్యర్థన మేరకు ప్రభుత్వానికి సమాచారం అందిస్తామని మహేష్ గౌడ్ తెలిపారు. సాయంత్రం వరకు దీనిపై తగిన సమాచారం ఇస్తామని క్లారిటీ ఇచ్చారు. మరోవైపు కేటీఆర్ పై పీసీసీ చీఫ్ ఫైర్ అయ్యారు. మీరు ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో శ్వేతపత్రం విడుదల చేస్తారా..? అంటూ కేటీఆర్ కు పీసీసీ చీఫ్ సవాల్ విసిరారు. నిరుద్యోగుల పట్ల మొసలి కన్నీరు కారుస్తున్నారని కేటీఆర్ ను విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చిన 10 నెలల్లో నే.. డీఎస్సీ.. వైద్యారోగ్యశాఖ లో ఉద్యోగాలు. గ్రూప్స్.. పోలీసు ఉద్యోగాలు ఇచ్చామన్నారు. మీరు ఏడున్నర లక్షల కోట్ల అప్పు చేసి మిగులు రాష్టాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చేశారని మండిపడ్డారు. ఇకపోతే తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో గ్రూప్ –1 అభ్యర్థులు సమావేశమయ్యారు. గ్రూప్–1 మెయిన్స్ పరీక్షలు వాయిదా వేసేలా సర్కార్‌పై ఒత్తిడి తేవాలని కేటీఆర్‌కు అభ్యర్థులు విన్నవించారు. ఈ సందర్భంగా అభ్యర్థుల సమస్యలను కేటీఆర్ విన్నారు. అయితే గ్రూప్–1 మెయిన్స్‌ను రీ షెడ్యూల్ చేయాలని గత కొద్ది రోజుల నుంచి అభ్యర్థులు డిమాండ్ చేస్తోన్న సంగతి తెలిసిందే. కానీ కాంగ్రెస్ సర్కార్ పట్టించుకోవడం లేదు. ఈ నెల 21 నుంచి గ్రూప్–1 మెయిన్స్ పరీక్షలు నిర్వహించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం సిద్ధమైంది. ఇదిలా ఉంటే ఈనెల 21 నుంచి జరిగే గ్రూప్–1 మెయిన్ పరీక్షలను వాయిదా వేయాలని డిమాండ్ చేస్తూ గత రాత్రి వందలాది మంది అభ్యర్థులు రోడ్లపైకి వచ్చి ఆందోళన చేసిన సంగతి తెలిసిందే.

# బిఆర్ఎస్ తెలంగాణ అస్తిత్వ పార్టీ

(మొదటి తరువాయి)

ఇక్కడ్నేమో హౌలా సీఎం.. ఈయనకు ఏం తెల్వది.. ఆగమాగం అవుతున్నాడని కేటీఆర్ మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్వీ సమావేశంలో కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు దోచుకోవడంలో బిజీగా ఉన్నారు. ఇటీవలే ఓ బిల్డర్ తనకు వద్దకు వచ్చి.. హైదరాబాద్‌లో కరెంట్ కనెక్షన్ కోసం 25 లక్షలు సమర్పించుకున్నట్లు చెప్పాడు. కాంగ్రెస్ నేతలు అందినకాడికి దోచుకుంటున్నారని కేటీఆర్ మండిపడ్డారు. గత పది నెలల్లో అత్యంత కష్టకాలాన్ని ఎదుర్కొన్నాం. ఎవరూ ఊహించని విధంగా అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయాం. ప్రతిపక్షంలో కూర్చుంటామని ఊహించలేదు. డిసెంబర్ 7న కేసీఆర్‌కు ప్రమాదం జరగడం.. మూడు నెలల పాటు ఇబ్బందికి గురయ్యారు. ఓ పది మంది ఎమ్మెల్యేలు ప్రలోభాలతో దొంగల్లో కలిసిపోయారు. మన ఆడబిడ్డ కవితమ్మను ఐదున్నర నెలలు జైల్లో పెట్టారు. ఇలాంటి పరిస్థితుల్లో కొట్లాడినం, పోరాడినం కానీ ఎవరికీ లొంగలేదు. పార్లమెంట్ ఎన్నికల్లో ఊహించిన దానికి భిన్నంగా ఫలితాలు వచ్చాయి. ఇవాళ కేసీఆర్‌ను తలచుకుంటున్నారు. కేసీఆర్ సీఎంగా ఉంటే రైతుబంధు, బతుకమ్మ చీరలు వస్తుండే అని అనుకుంటున్నారు. కులమతాలకు అతీతంగా కేసీఆర్‌ను తలచుకుంటున్నారని కేటీఆర్ తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ అంటే కేసీఆర్‌దో, కేటీఆర్‌దో కాదు.. ఇది తెలంగాణ ప్రజల గొంతుక అని కేటీఆర్ స్పష్టం చేశారు. స్వీయ రాజకీయ అస్తిత్వమే తెలంగాణకు శ్రీరామరక్ష.. కేసీఆర్ నాయకత్వం, గులాబీ జెండానే తెలంగాణకు రక్షణ. ఈ పార్టీ మరో 75 ఏండ్ల పాటు ఒక డీఎంకే లాగా, శిరోమణి అకాలీదళ్ లాగా ఉంటది. ఈ పార్టీ మన తెలంగాణ ప్రజలది అని కేటీఆర్ స్పష్టం చేశారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలతో మనం జాగ్రత్తగా ఉండాలి. కాంగ్రెస్‌నే శత్రువుగా చూడాల్సిన అవసరం లేదు. తెలంగాణ సమాజానికి మరింత డేంజరస్ పార్టీ బీజేపీనే. మతాలను అడ్డంపెట్టుకుని, మతపరమైన రాజకీయాలు చేస్తూ.. దేవుడిని అడ్డుపెంట్టుకుని పిల్లలను రెచ్చగొడుతున్నారు. తెలంగాణకు చేసిందేమీ లేదు బీజేపీ. ఐఐటీ, ఐఐఎం, మెడికల్, నర్సింగ్ కాలేజీ ఇవ్వలేదు. ఆఖరికి ఒక్క నవోదయ పాఠశాల కూడా ఇవ్వలేదు. తెలంగాణకు ఏం ఇచ్చారని అడిగితే ఎవరు చెప్పరు.. కిషన్ రెడ్డి, బండి సంజయ్‌కు మాటలు రావు. కానీ పిల్లలను అడ్డం పెట్టుకుని రాజకీయాలు చేస్తున్నారు. ఇక రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని అన్ని వర్గాలను మోసం చేశారని కేటీఆర్ ధ్వజమెత్తారు.

# పకడ్బందీగా గ్రూప్- 1 పరీక్షలు

(మొదటి తరువాయి)

సచివాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. టీజీపీఎస్సీ కార్యాలయం నుంచి చైర్మన్ మహేందర్ రెడ్డి, సభ్యులు, సచివాలయం నుంచి డీజీపీ జితేందర్, కమిషన్ కార్యదర్శి నవీన్ నికోలస్, ఎస్పీడీసీఎల్ ఎండీ ముష్రాఫ్ అలీ, రాష్ట్ర కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ కర్ణన్, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల కలెక్టర్లు అనుదీప్, శశాంక్, గౌతమ్ తదితర అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ .. గ్రూప్–1 మెయిన్స్ పరీక్షలకు 34,383 మంది అభ్యర్థులు హాజరవుతారని తెలిపారు. హెచ్ఎండీఏ పరిధిలో 46 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు సీఎస్ శాంతి కుమారి. టీజీపీఎస్సీ చైర్మన్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో తొలిసారిగా గ్రూప్–1 మెయిన్స్ పరీక్షలు జరుగుతుండడంతో.. పరీక్షల నిర్వహణలో అత్యంత జాగ్రత్తగా విధులు నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఆధునిక సాంకేతికత, సోషల్ మీడియా యాక్టివ్‌గా ఉన్న ప్రస్తుత పరిస్థితుల్లో పరీక్షల నిర్వహణ కూడా సవాలుతో కూడుకుంటున్నదని తెలిపారు. ఈ నేపథ్యంలో ఏవిధమైన అపోహలు, పుకార్లకు తావివ్వకుండా తగు జాగ్రత్తలు చేపట్టాలని మహేందర్ రెడ్డి సూచించారు.

## హర్యానా ముఖ్యమంత్రిగా సైనీ ప్రమాణస్వీకారం

(మొదటి తరువాయి)

ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా, రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ , ఏపి సిఎం చంద్రబాబు నాయుడు తదితరులు హాజరయ్యారు. సీఎంతోపాటు అనిల్ విజ్, క్రిషన్ లాల్ పన్వార్, రావ్ నర్బీర్ సింగ్, మహిపాల్ ధండా, విపుల్ గోయెల్, అరవింద్ కుమార్ శర్మ, శ్యామ్ సింగ్ రాణా మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఇక్కడ సీఎం సహా 14 మంది మంత్రులు ఉండే అవకాశం ఉంది. సైనీ ప్రమాణ స్వీకార కార్యక్రమం ముగియడంతో పంచ్‌కులాలో ప్రధాని మోదీ అధ్యక్షతన ఎన్డీయే విస్తృత సమావేశం జరిగింది. దీనికి పవన్ కల్యాణ్ హాజరు కానున్నారు. జమిలి ఎన్నికలు, జనగణన, ఉమ్మడి పౌర స్మృతి తదితర కీలక అంశాలపై ఈ భేటీలో చర్చించే అవకాశాలున్నాయి. బీజేపీకి, ఎన్డీయే పార్టీలకూ మధ్య సమన్వయానికి ఒక కమిటీ ఏర్పాటు చేయవచ్చని, ఇదే సమావేశంలో ఏపీ సీఎం చంద్రబాబుకు కీలక బాధ్యతలు అప్పగించవచ్చని చర్చ జరుగుతోంది. రాష్ట్రంలోని 90 అసెంబ్లీ నియోజకవర్గాల్లో బీజేపీ 48, కాంగ్రెస్ 37 సీట్లలో గెలుపొందాయి. దేశవ్యాప్తంగా దాదాపు అన్ని ఎగ్జిట్ పోల్స్ హరియాణాలో కాంగ్రెస్ విజయం సాధిస్తుందని అంచనా వేసింది. 90 స్థానాల్లో 67.9 శాతం పోలింగ్ నమోదైంది. గెలుపొందిన సీనియర్ నేతల్లో నయాబ్ సింగ్ సైనీతో పాటు, కాంగ్రెస్ నేత భూపిందర్ సింగ్ హుడా, ఃఏఖ నేత అనిల్ విజ్ (అంబలా కాంట్), శ్రుతి చౌదరి (తోషమ్), ఎఔఒఆ అర్జున్ చౌతాలా తదితరులు ఉన్నారు.

## మద్యం ధరలపై కన్నేసిన సర్కార్

(మొదటి తరువాయి)

చేస్తున్న మందుబాబులకు ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం పెద్ద షాకే ఇవ్వబోతుంది. రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మద్యం ఆదాయాన్ని అదనంగా మరో రూ.5,318 కోట్లకు పెంచాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సాధారణంగా బీర్ల ఉత్పత్తి కేంద్రాలకు చెల్లించే ధరలను ప్రభుత్వం ప్రతి రెండేళ్లకొకసారి పెంచుతుంది. అలాగే ఈసారి వివిధ రకాల మద్యంపై రూ. 20 నుంచి రూ. 150 పెంచాలని ప్రభుత్వాన్ని బ్రూవరీలు కోరాయి. ఏటా బతుకమ్మ, దసరా సందర్భంగా రాష్ట్రంలో లిక్కర్ అమ్మకాలు భారీగా పెరుగుతున్నాయి. ఈసారి కూడా మందుబాబులు అదే ఒరవడిని కొనసాగిస్తూ భారీ రికార్డు నెలకొల్పారు. కేవలం 10 రోజుల వ్యవధిలో రూ.1,100 కోట్లకుపైగా మందును తాగేశారు. పది రోజుల్లో వెయ్యి కోట్ల మేర మద్యం విక్రయాలు జరిగినట్లు అబ్కారీ అధికారులు చెబుతున్నారు. బార్లు, మద్యం దుకాణాలతో పాటుగా పబ్‌లలోనూ అమ్మకాలు పెరిగాయి. దీంతో సర్కార్ ఖజానాకు.. మద్యం భారీగా ఆదాయం తెచ్చి పెట్టింది. మద్యం అమ్మకాల్లో ఎప్పటిలాగే హైదరాబాద్ అగ్రస్థానంలో నిలిచింది. రాష్ట్రంలో 2 వేల 260 మద్యం దుకాణాలు, 1,171బార్లు, రెస్టారెంట్లు ఉన్నాయి. వీటితో పాటుగా పబ్బుల్లోనూ మద్యం అమ్మకాలు కొనసాగుతున్నాయి. ఏటా దసరా వేళ తెలంగాణలో మద్యం ఎక్కువ మొత్తంలో అమ్ముడవుతుంది. 10 రోజులవ్యవధిలోనే 17 లక్షల 59 వేల బీర్లు అమ్ముడుపోయాయట. మద్యం అమ్మకాల్లో ఉమ్మడి రంగారెడ్డి టాప్‌లో ఉండగా ఉమ్మడి కరీంనగర్, నల్లగొండ, వరంగల్ జిల్లాలు తర్వాతి మూడు స్థానాల్లో ఉన్నాయి. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల్లో మద్యం అమ్మకాలు ప్రభుత్వానికి భారీ ఆదాయాన్ని సమకూర్చాయి. గత ఏడాది అక్టోబర్ 1 నుంచి 10వ తేదీతో పోలిస్తే ఈ ఏడాది ఇదే సమయంలో పది రోజులకుగానూ అమ్మకాలు కాస్త తగ్గాయి. గ్రేటర్ హైదరాబాద్, సికింద్రాబాద్, మేడ్చల్, మల్కాజిగిరి, శంషాబాద్, సరూర్‌నగర్, వికారాబాద్ జిల్లాల పరిధిలో 674 మద్యం దుకాణాలు ఉండగా, 2023లో మద్యం అమ్మకాల ద్వారా రూ.317 కోట్ల 21 లక్షల ఆదాయం సమకూరినట్లు అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం రూ.312 కోట్లే ఖజానాకు వచ్చింది. గతంతో పోల్చితే ఎక్సైజ్ ఆదాయం రూ.5 కోట్ల 18 లక్షలు తగ్గడం గమనార్హం.

## చీరలు లేకుండానే ముగిసిన బతుకమ్మ

(మొదటి తరువాయి)

శోచనీయం అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. మా ప్రభుత్వం ఏటా రూ. 300 కోట్లతో బతుకమ్మ చీరెలు పంపిణీ చేసిందని ఒప్పుకున్నందుకు ముందుగా మీకు ధన్యవాదాలు అని సీతక్కను ఉద్దేశించి హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. అయితే అంతకు మించిన ప్రయోజనాలను కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు కల్పించినట్లు భ్రమలు కలిపించే ప్రయత్నం చేయడం హాస్యాస్పదం అని హరీశ్‌రావు పేర్కొన్నారు. మహిళలకు ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పిన హామీలు అమలు చేయకుండా, ప్రచారం కోరుకోవడం ముఖ్యమంత్రితో పాటు మంత్రులకు అలవాటుగా మారింది. మహాలక్ష్మి పథకానికి ఈ రాష్ట్రంలోని రేషన్ కార్డు కలిగి ఉన్న 93 లక్షల కుటుంబాలలో 18 ఏళ్లు నిండిన ఒక్క మహిళను అర్హులుగా తీసుకున్నా.. 10 నెలలుగా నెలకు రూ. 2,500 చొప్పున 93 లక్షల మహిళలకు ఒక్కోక్కరికీ రూ. 25,000 వేలు బాకీ పడ్డారు. అంటే మొత్తం రూ. 23,250 కోట్లు. మహాలక్ష్మి అమలు చేయకుండా మోసం చేయడమే కాకుండా రూ. 3,325 కోట్ల లెక్క చెప్పి, చెల్లించాల్సిన రూ. 23,250 కోట్లు కప్పి పుచ్చారని హరీశ్‌రావు ధ్వజమెత్తారు.

# సమాజ విలువలు, సంస్కృతి, సాంప్రదాయాలకు, గ్రంథాలయాలు పట్టుగొమ్మలు





-జిల్లాలోని ప్రతి మండలంలో గ్రంథాలయాలను ప్రారంభిస్తాం

-రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక సాంస్కృతిక పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

**వనపర్తి అక్టోబర్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
సమాజంలో నైతిక విలువలు, సంస్కృతి తో పాటు ధైర్య సాహసాలకు గ్రంథాలయాలు ఎంతో తోడ్పడతాయని రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి కృష్ణారావు అన్నారు. గురువారం వనపర్తి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా నియమితులైన లంకల గోవర్ధన్ సాగర్ ప్రమాణ స్వీకారం కార్యక్రమం ఫంక్షన్ హాల్లో నిర్వహించగా మంత్రి జూపల్లి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తాను గ్రాడ్యూట్ పూర్తి చేయడానికి హైదరాబాద్ అఫ్జల్ గంజ్ లోని స్టేట్ లైబ్రరీ ప్రధాన కారణమని, తాను అందులో చదువుకొని డిగ్రీ పాస్ అయినట్లు జ్ఞాపకం చేసుకున్నారు. విద్యార్థులకు నాణ్యత, విలువలతో కూడిన విద్యాభ్యాసం లేనందున విద్యార్థులు చిన్న చిన్న విషయాలకే ఆత్మహత్యలకు పాల్పడుతున్నాడని, విద్యార్థులు పెడదారి పట్టకుండా నాణ్యమైన విద్యతో పాటు క్రీడలు బాగా ఆడాలని సూచించారు. విద్యతో పాటు ఆటలు ఆడటం వల్ల నైపుణ్యం, ధైర్య సాహసాలు వస్తాయని తెలియజేశారు. వనపర్తి జిల్లాలో ప్రతి మండలంలో గ్రంథాలయాలను పండగ వాతావరణంలో ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని అందుకు అవసరమైన నిధులు తాను మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ప్రతి గ్రంథాలయంలో తెలుగు, ఆంగ్ల పత్రికలు ఉండాలని వాటితో పాటు ఉద్యోగ పోటీ పరీక్షలకు ఉపయోగపడే పుస్తకాలను గ్రంథాలయాల్లో ఉంచాలని సూచించారు. గత ప్రభుత్వం దాదాపు 8 లక్షల కోట్లు అప్పులు చేసి వెళ్లిందని వాటికి ప్రతి నెల వడ్డీ చెల్లించేందుకు రూ. 5 వేల కోట్లు అవసరం అవుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి బాగులేనప్పటికిని ఇచ్చిన హామీలను నెరవర్చుకుంటూ వెళుతున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి మాట్లాడుతూ చదువుల పర్తి గా పేరుగాంచిన వనపర్తి జిల్లాలో విద్యార్థులను ఉద్యోగ పోటీ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించడానికి గ్రంథాలయాలను బలోపేతం చేస్తామని హామీ ఇచ్చారు. ఒక కోటి రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, గ్రంథాలయంలో అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గంధాలయాన్ని బాగా అభివృద్ధి చేసి విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెంచాల్సిన బాధ్యత కొత్తగా ఎంపికైన గ్రంథాలయ చైర్మన్ పై ఉందని తెలిపారు. గ్రంథాలయంతో పాటు వనపర్తి జిల్లా అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేయించాల్సిందిగా మంత్రిని కోరారు. జిల్లాకు ట్యాంక్ బండ్ గా ఉన్న నల్ల చెరువును పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి పరచేందుకు సహకరించాలని జిల్లా ప్రజలు సాయంత్రం పూట ఆహ్లాదం కొరకు ఒక బోట్ మంజూరు చేయమని మంత్రిని కోరగా వెంటనే మంజూరు చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు నూతనంగా గ్రంథాలయ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన లంకల గోవర్ధన్ సాగర్ మాట్లాడుతూ మనిషి మనో విజ్ఞానానికి గ్రంథాలయం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ ప్రాంతంలో గ్రంథాలయాల అభివృద్ధికి సురవరం ప్రతాపరెడ్డి కృషి చేశారని కొనియాడారు. విద్యార్థులు పోటీ పరీక్షల సన్నద్ధతకు అవసరమైన పుస్తకాలు గ్రంథాలయంలో అందుబాటులో ఉంచేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అంతకుముందు రాష్ట్ర గ్రంథాలయ అధ్యక్షుడు రియాజ్ లంకల గోవర్ధన్ సాగర్ చేత వనపర్తి జిల్లా గ్రంథాలయాల చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేయించారు. జిల్లా మత్స్య శాఖ ద్వారా నల్ల చెరువులో చేప పిల్లల విడుదల గురువారం జిల్లా మత్స్య శాఖ ఆధ్వర్యంలో స్థానిక నల్ల చెరువులో రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జుపల్లి కృష్ణారావు, స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి తో కలిసి 70 వేల చేప పిల్లలను వదిలారు. జిల్లాలో చెరువులు, రిజర్వాయర్లు బాగా ఉన్నాయని, వర్షాలు బాగా కురువడంతో నీటి లభ్యత సైతం పుష్కలంగా ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వం ద్వారా చేపల పెంపకం పెంచి ఉపాధి కల్పనకు కృషి చేస్తుందని తెలిపారు. డి.సి.సి.బి చైర్మన్ విష్ణు వర్ధన్ రెడ్డి, రాష్ట్ర గ్రంథాలయాల అధ్యక్షుడు రియాజ్, మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, జిల్లా మత్స్య శాఖ అధికారి లక్ష్మప్ప, గ్రంథాలయ కార్యదర్శి మనోజ్, సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఏజీ రేడియం వర్క్ షాపు ప్రారంభం




**వెల్దండ, అక్టోబర్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
స్వయం ఉపాధి ఎంచుకొని ఆర్థికంగా ఎదగాలని సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో నూతన ఏజీ రేడియం షాపును ప్రారంభించి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఏజీ రేడియం షాప్ నిర్వాహకుడు యాదగిరి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సిమ్ముల తిరుపతిరెడ్డి, మాజీ సర్పంచ్ గుద్దేటి ప్రభాకర్, శ్రీను, రామస్వామి, గడుసు పెంటయ్య, గుద్దేటి కిష్టాలు, దాసరి మహేష్, మట్ట విష్ణు గౌడ్, మట్ట శివ, మల్లయ్య, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## గట్టిఇప్పల పల్లి గ్రామంలో వాల్మీకి జయంతి వేడుకలు



**కల్వకుర్తి, అక్టోబర్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
తలకొండపల్లి మండలం గట్టిఇప్పల పల్లి గ్రామంలో ఆదికవి శ్రీ వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, బీ.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మరియు మాజీ ఎంపీపీ శ్రీనివాస్ యాదవ్ హాజరై వాల్మీకి మహర్షికి పూజలు నిర్వహించారు. లఅనంతరం రేణురెడ్డి, మండల కృష్ణయ్య గారి నూతనంగా ఏర్పాటు చేసిన బాలాజీ రియల్ ఎస్టేట్స్ కార్యాలయాన్ని సందర్శించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల బీ.ఆర్.ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఉప్ప సర్పంచ్ స్వామి, గ్రామ బీ.ఆర్.ఎస్ అధ్యక్షుడు ఎదుల రాజు, నాయకులు మండల కృష్ణయ్య, రేణురెడ్డి, గుజ్జుల మహేష్, రాజేందర్, అశోక్, శ్రీను, మచ్చేంధర్, అనంత రాములు, రమేష్, అంజయ్య, రాజు, రమేష్, శేఖర్, జీవ తదితరులు పాల్గొన్నారు.

## శెట్టిపల్లిలో పశువులకు గాలి కుంటు నివారణ టీకాలు



**ఆమనగల్లు, అక్టోబర్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
శెట్టిపల్లి గ్రామంలో 363 ఆవులు మరియు 3 గేదలకు ఉచితంగా గాలి కుంటు నివారణ టీకాలు వేయడం జరిగింది. నేడు సింగంపల్లి గ్రామంలో పశువులకు టీకాలు వేయడం జరుగుతుంది. అందరూ పాడి రైతులు తమ పశువులకు టీకాలు వేసి, అవి వ్యాధి బారిన పడకుండా కాపాడుకోవాలని పశువైద్య అధికారి డా. అగ్నివేష్ సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్య సిబ్బంది సులేమాన్, యాదయ్య , బురానొద్దిన్ , పాలక్ష మరియు గోపాలమిత్రలు హరీష్, రమేష్, ప్రకాష్ పాల్గొన్నారు.

## పోస్ట్ ఆఫీస్ కు సూచిక బోర్డు పెట్టాలి





**వెల్దండ, అక్టోబర్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
వెల్దండ మండల కేంద్రంలో పోస్ట్ ఆఫీస్ ప్రస్తుతం గ్రామ పంచాయతీ భవనంలో కొనసాగుతోంది. గతంలో ఇక్కడే సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కార్యాలయం ఉండేది, అయితే, అది ఇప్పుడు పోలీస్ స్టేషన్ ఆవరణలోకి మారిపోయింది. కానీ, సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బోర్డు మాత్రం అక్కడే ఉండిపోయింది. ప్రజకి అసలు తపాలా కార్యాలయం ఎక్కడ ఉంది అని అర్థం అవ్వలేదు. ఈ కారణంగా ప్రజలు అసౌకర్యానికి గురవుతున్నారు. అందువల్ల వెల్దండ మండల ప్రజలు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బోర్డును తొలగించి, పోస్ట్ ఆఫీస్ బోర్డును ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

## శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలి

-కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**కడ్తాల్ అక్టోబర్ 17, (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కడ్తాల్ మండలంలోని వంపుగూడ గ్రామంలో నేషనల్ అకాడమీ కన్స్ట్రక్షన్ ఆధ్వర్యంలో గురువారం నిరక్షరాస్యత, నిరుద్యోగ యువతీ, యువకులకు, భవన నిర్మాణ రంగంలో శిక్షణా తరగతులు 15 రోజులుగా 30, మంది శిక్షణా ఎస్సీ సెల్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు పోతుగంటి అశోక్ అధ్వర్యంలో నిర్వహించిన ముగింపు శిక్షణ శిబిరాన్ని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న శిక్షణ శిబిరాలను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు అయిళ్ళ శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యట నరసింహ, డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, నాయకులు బిక్య నాయక్, బిచ్చ నాయక్, హన్మనాయక్, భాస్కర్ రెడ్డి, జహంగీర్ బాబా, జహంగీర్ అలీ, చందోజి, చల్లా మహేందర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, ట్రైనర్లు AD అంజయ్య, పుష్పాంజలి, ప్రభాకర్, లేబర్ కార్మికులు పాల్గొన్నారు.

## రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష ఎన్నికలకు నామినేషన్ల దాఖలు



**హైదరాబాద్, అక్టోబర్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుల ఎన్నికలకు నామినేషన్ల ప్రక్రియ గురువారం అట్టహాసంగా ప్రారంభమైంది. ఈ మేరకు ఆరు నామినేషన్లు దాఖలు అయినట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. తెలంగాణ రాష్ట్ర, రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య సంఘం మహాసభ పిలుపుమేరకు, వనస్థలిపురం వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉరే లక్ష్మణ్ గుప్తా, ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు, డిసిసిబి డైరెక్టర్, ఆమనగల్లు, కడ్తాల సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా తెలిపారు. నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమై, సాయంత్రం నామినేషన్ ఉపసంహరణకు అవకాశం కల్పించినట్లు తెలియజేశారు. అధ్యక్షుల ఎన్నికకు ఆగిరి రవికుమార్ గుప్తా, సరబు రమేష్ గుప్తా, గందె సురేష్ గుప్తా, మలిపెద్ద శ్రీనివాస్ గుప్తా, బెల్లం రమేష్ గుప్తా, విశ్రాంత తహసిల్దార్ సరబు జగన్ గుప్తా లు నామినేషన్ దాఖలు చేసినట్లు పేర్కొన్నారు. ఈనెల 25న రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష స్థానానికి ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు గుప్తా, కార్యదర్శి కిరణ్ కుమార్ గుప్తా, యువజన సంఘం అధ్యక్షుడు కొత్త రవి గుప్తా, మాజీ అధ్యక్షుడు అర్థం లక్ష్మయ్య గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## రాంపూర్‌లో నూతన సభ్యత కార్యక్రమం



**తలకొండపల్లి, అక్టోబర్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం రాంపూర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ డిపార్ట్మెంట్, ఆమనగల్ ఎక్సైజ్ సిఐ బద్యనాథ్ చోహాన్ మరియు ఎక్సైజ్ ఎస్ఐ ఆధ్వర్యంలో రాంపూర్ గౌడ సంఘం నూతన సభ్యత కార్యక్రమం నిర్వహించారు. కొత్తగా కల్లుగీత కార్మికులు సభ్యత్వం తీసుకున్నారు. అదేవిధంగా ఎక్సైజ్ డిపార్ట్మెంట్ వారి ఆధ్వర్యంలో లైసెన్స్ సంబంధిత రెన్యువల్ ప్రక్రియను పూర్తి చేశారు. ఎక్సైజ్ సిఐ మాట్లాడుతూ, ఈత చెట్లను పెంచి జీవనోపాధి సద్వినియోగం చేసుకోవాలని, ఎవరైనా ఈత చెట్లను మరియు తాటి చెట్లను నరికితే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ డిపార్ట్మెంట్ టీము, రాంపూర్ గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# నందివనపర్తిలో వాసవి కన్యకా పరమేశ్వరి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం



నందివనపర్తి, అక్టోబర్ 17 (నీలగిరిఎక్స్‌ప్రెస్): యాచారం మండలం నందిశవనపర్తి గ్రామంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఆద్యంతం మహోత్సవాలు జరుగనున్నాయి. ఈ కార్యక్రమాలు 18-10-2024 శుక్రవారం నుండి 20-10-2024 ఆదివారం వరకు జరగనున్నాయి.

కార్యక్రమ వివరాలు:

తేదీ: 18-10-2024 శుక్రవారం

ఉదయం 8 గంటలకు గణపతి పూజ, పుణ్యాహావచనము, బ్రాహ్మణ పూజ, యాగశాల ప్రవేశం, సర్వతోభద్ర మండపం పూజలు

10 గంటలకు గ్రామములో ప్రతిష్ట విగ్రహా ఊరేగింపు, ప్రాణప్రతిష్ట

సాయంత్రం: 5:30

విగ్రహ, యంత్ర జలాధివాసములు, పంచాంగవ్య అభిషేకములు

6:30 నిమిషాలకు అగ్ని ప్రతిష్ట, మూలమంత్ర హెూమములు

తేదీ: 19-10-2024 శనివారం

ఉదయం: గణపతి పూజ, మూలమంత్ర హెూమాలు, సూర్య నమస్కారాలు, రుద్రాభిషేకములు

సాయంత్రం 5:30 నిమిషాలకు మూలమంత్ర హెూమములు, పుష్పాధివాస, శయ్యాధివాస

తేదీ: 20-10-2024 ఆదివారం

ఉదయం: గణపతి పూజ, పుణ్యాహావాచనం, యంత్ర ప్రతిష్ట, విగ్రహ ప్రతిష్ట

సాయంత్రం 4 గంటలకు ఉత్సవ విగ్రహ ఊరేగింపు

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ గుప్త, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, తెలంగాణ రాష్ట్ర ధరణి కమిటీ చైర్మన్ ముదిరెడ్డి కోదండ రెడ్డి మరియు ఇతర విశిష్ట అతిథులు హాజరుకానున్నారు.

ఆర్యవైశ్యులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆర్యవైశ్య సంఘం నందివనపర్తి అధ్యక్షులు కొండూరు రామనాధం గుప్తా తెలిపారు. పూర్తి వివరాలకు 9550628630, 9391013983, 9849681962, 9912101269 నంబర్లను సంప్రదించవచ్చు.

# పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేయించాలి

**-మండల పశువైద్య అధికారిని డాక్టర్ రాధిక**



అక్టోబర్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): నర్సంపేట ఆర్సి: పాడి రైతులు సకాలంలో పశువులకు గాలికుంటు నివారణ టీకాలు తప్పకుండా వేయించాలని మండల పశువైద్య అధికారి డాక్టర్ జి రాధిక అన్నారు.గురువారం చెన్నారావుపేట మండలం కొనాపురం గ్రామంలో పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారిని మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు ఒక్కటే మార్గమని అన్నారు. ఈవ్యాధి నివారణకు సంబంధించి పశువులకు టీకాలు వేయడం ఎంతో ఉపయోగమన్నారు.అదేవిధంగా వ్యాధిసోకిన పాడి పశువుల్లో తగ్గేపాల ఉత్పత్తిని శాశ్వతంగా నివారించవచ్చున్నారు.గ్రామంలోని సుమారు 100 పశువులకు ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ రాజు, గోపాలమిత్ర ప్రసాద్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుడికి మారం రాము నివాళి



అక్టోబర్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): నర్సంపేట ఆర్సీ : నెక్కొండ గ్రామం రాజీవ్ నగర్ కాలనీకి చెందిన ఈదునూరి జంపయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పిఎసిఎస్ చైర్మన్ మారం రాము జంపయ్య భౌతిక దేహాన్ని సందర్శించి, పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. గ్రామపంచాయతీ కార్మికుడిగా ఉండి నెక్కొండ పట్టణానికి చేసిన సేవలను ఈ సందర్భంగా మారం రాము గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ కొమ్ము రమేష్ యాదవ్,మాజీ సొసైటీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి,మాజీ ఉపసర్పంచ్ దేవనబోయిన వీరభద్రయ్య,సీనియర్ నాయకులు ఈదునూరి వెంకటేశ్వర్లు,ఈదునూరి రవి, మాజీ వార్డు సభ్యులు బండారి రమేష్ యాదవ్,పట్టణ యూత్ అధ్యక్షులు బొడ్డుపల్లి రాజు,వద్దూరి సంపత్, ఈదునూరి శ్రీనాథ్,ఈదునూరి వెంకన్న,ఎర్ర శ్రీధర్,తెల్ల కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భవనాల శాఖ ద్వారా చేపడుతున్న అభివృద్ధి పనులలో వేగం పెంచాలి

**-జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు**



వనపర్తి అక్టోబర్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): గురువారం మధ్యాహ్నం కలె క్టర్ ఛాంబర్ లో రోడ్లు భావనల శాఖ ఇంజనీర్లు, మున్సిపల్ కమిషనర్ తో పెండింగ్ పనులపై సమీక్ష నిర్వహించారు మదనాపూర్ వంతెన పనులు త్వరగా పూర్తి చేయాలని ఆర్ అండ్ బి ఇంజనీరు ను అయన ఆదేశించారు. అదేవిధంగా కే.డి.ఆర్ పాలిటెక్నిక్ కళాశాల వెనక భాగంలో వసతి గృహాల ఏర్పాటుకు సంబంధించిన మరమ్మతు పనులు త్వరగా పూర్తి చేసి ఇవ్వాలని సూచించారు.వనపర్తి బైపాస్ రోడ్డు గురించి సమీక్షిస్తూ మొత్తం 8 కిలోమీటర్ల బైపాస్ రోడ్డుకు భూసేకరణ పై గూగుల్ ఎర్త్ ద్వారా పరిశీలించారు. ప్రభుత్వ స్థలం, అటవీ శాఖ భూమి పోను మిగిలిన 19 ఎకరాల స్థలం భూసేకరణ చేసేందుకు చేపట్టాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు.వనపర్తి పట్టణంలో రోడ్డు విస్తరణ, ఘనపూర్ రోడ్డు, పెబ్బేరు రోడ్డు, పాన్గల్ రోడ్డు విస్తరణ పై సమీక్ష నిర్వహించారు.ఘనపూర్ రోడ్డు విస్తరణ లో భాగంగా రోడ్డు పై ఉన్న దర్గా, దేవాలయం తొలగించి విస్తరణ పనులు పూర్తి చేయాలని సూచించారు.బిజినేపల్లి రోడ్డు విస్తరణ లో భాగంగా మిగిలిపోయిన కొంత రోడ్డు విస్తరణ పనులు త్వరగా పూర్తి చేయాలని సూచించారు.పానగల్ రోడ్డు విస్తరణకు సంబంధించి భూసేకరణ పై చర్యలు తీసుకోవాలని, ఆక్రమణలు చేసిన వారికి నోటీసులు జారీ చేయాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. వనపర్తి, పెబ్బేరు రోడ్డు విస్తరణ పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.రోడ్లు భవనాల శాఖ కార్యనిర్వాహక ఇంజనీరు దేశ్య నాయక్, డి. ఈ సీతారామ స్వామి, మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్, తహసిల్దార్ కిషన్ నాయక్ తదితరులు ఉన్నారు.

# వాల్మీకి మహర్షి జీవన విధానం భావి తరాలకు ఆదర్శనీయమని.

**-జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



వనపర్తి అక్టోబర్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): గురువారం వాల్మీకి జయంతి సందర్భంగా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఐ.డి.ఓ.సీ లో నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే మేఘా రెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ మహర్షి చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సత్ప్రవర్తన, సన్మార్గంలో నడవడిక మొదలు పెడితే మహర్షులవుతారని వాల్మీకీ జీవితం ద్వారా తెలుసుకోవచ్చునని అన్నారు. ఎమ్మెల్యే మేఘా రెడ్డి మాట్లాడుతూ రామాయణ గ్రంథాన్ని రచించిన వాల్మీకి ఆదర్శనీయుడన్నారు.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్, అన్ని శాఖల జిల్లా అధికారులు, వాల్మీకీ కులస్తులు, ప్రజా సంఘాల నాయకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

# ఆదికవి శ్రీ వాల్మీకి జయంతి వేడుకలో రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి

**-బీ.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు CL శ్రీనివాస్ యాదవ్**



తలకొండపల్లి అక్టోబర్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం గట్టిఇప్పల పల్లి గ్రామంలో ఆదికవి శ్రీ వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి బీ.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ ఎంపీపీ CL. శ్రీనివాస్ యాదవ్ హాజరై వాల్మీకి మహర్షికి పూజలు నిర్వహించారు. అనంతరం రేణురెడ్డి,మండల కృష్ణయ్య నూతనంగా ఏర్పాటు చేసిన భవాని రియల్ ఎస్టేట్స్ కార్యాలయాన్ని సందర్శించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల బీ.ఆర్.ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఉప్ప సర్పంచ్ స్వామి,మండల కాంగ్రెస్ పార్టి మాజీ అధ్యక్షుడు గుజ్జుల మహేష్,గ్రామ బీ.ఆర్.అధ్యక్షుడు. ఎదుల రాజు, గ్రామ కాంగ్రెస్ పార్టి అధ్యక్షుడు ప్రశాంత్ రెడ్డి,నాయకులు మండల కృష్ణయ్య,రేణురెడ్డి,రాజేందర్, రాజశేఖర్ శెట్టి, బద్దుల అంజయ్య, కానుగుల జంగయ్య, కోలా రమేష్, కిషన్, శేఖర్, అశోక్,శ్రీను, మచ్చేంధర్, అనంత రాములు, కొండల్, రాజు, రమేష్ , రాఘవేందర్, జీవ, పాండు, తదితరులు పాల్గొన్నారు....!!

# ఎన్నికల హామీలన్నీ నెరవేరుస్తా

**-కల్వకుర్తి నియోజకవర్గం లో బీటీ రోడ్ల ఏర్పాటుకు 200 కోట్లు మంజూరు .**

**-కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**



ఆమనగల్లు అక్టోబర్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తానని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు .ఆమనగల్లు పట్టణంలోని కళ్యాణి గార్డెన్స్ లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే కసిరెడ్డి మాట్లాడారు .ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చెరువుతో రాష్ట్ర ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి , సీతక్క సహకారంతో కల్వకుర్తి నియోజకవర్గం లో బీటీ రోడ్ల నిర్మాణానికి ఆయా శాఖల నుండి 204 కోట్ల రూపాయలు మంజూరైనట్టు ఎమ్మెల్యే తెలిపారు. రోడ్ల మంజూరులో మాడుగుల ,కల్వకుర్తి మండలాలకు పెద్దపీట వేయగా ఆమనగల్లు,తలకొండపల్లి మండలాలను పూర్తిగా విస్మరించారు. కే ఎల్ ఐ డి 82 కాలువ అసంపూర్తి పనులు వారం రోజుల్లో పూర్తిచేసి చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందిస్తామని ఆయన తెలిపారు త్వరలోనే కోర్టు పరిధిలో ఉన్న ఆమనగల్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన స్థల వివాదానికి పరిష్కారం చూపించి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకువస్తానన్నారు . నియోజకవర్గంలోని రోడ్ల కనెక్టివిటీ కోసం రూపాయల 100 కోట్లతో ప్రతిపాదనలు పంపినట్లు త్వరలోనే నిధులు విడుదలవుతాయి అని ఆయన తెలిపారు .కల్వకుర్తి నియోజకవర్గం లో రెండో విడత సమీకృత గురుకులలు ఆయన తెలిపారు . ఆమనగల్లులో స్కిల్స్ సెంటర్ త్వరలోనే ఏర్పాటు చేయనున్నట్టు పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి ఇంత పెద్ద మొత్తంలో సహకారం అందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు మంత్రులకు ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు .నియోజకవర్గాన్ని ప్రవణాలికాబద్ధంగా అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు కసిరెడ్డి .అనంతరం నియోజకవర్గ అభివృద్ధికి 204 కోట్లు తెచ్చినందుకు పిసిసి కార్యవర్గ సభ్యుడు శ్రీనివాస్ గౌడ్ నారాయణరెడ్డిని శాలువాతో సత్కరించారు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి సభ్యులు బాలాజీసింగ్, ఐఎన్టీయూసి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఎంగలి ప్రసాద్, సేవాదళం అధ్యక్షుడు బాబా మాజీ ఎంపీటీసీ శ్రీనివాసరెడ్డి బ్లాక్ ,పట్టణ ,మండల ,అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.